GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

Spot Speed NEWS
MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
రి.నెం. 100/2020
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజీ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

సంపుటి : 7 | సంచిక : 87 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 02-12-2024 | పేజీలు : 3

దక్షిణ భారతదేశంలో పార్లమెంట్ ఒక సెషన్

తెరపైకి కొత్త డిమాండ్

- ప్రభుత్వం సిద్ధపడితే హైదరాబాద్, బెంగళూరు పోటీ
- అమలులో రెండు నగరాల్లో అసెంబ్లీ సమావేశాలు

టి మీడియా, డిసెంబర్ 1,ఢిల్లీ:

పార్లమెంట్ సమావేశాల్లో ఒక సెషన్ దక్షిణ భారతదేశంలో నిర్వహించాలన్న డిమాండ్ కొత్తగా తెరపైకి వస్తోంది. పార్లమెంట్ ఉభయ సభలు ఏడాదికి మూడు సార్లు సమావేశమవుతాయి. ఇందులో జనవరి నెలాఖరున ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాలు మధ్యలో కొన్నాళ్ల విరామంతో రెండు విడతలుగా సాగుతాయి. జులై–ఆగస్ట్ నెలల్లో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు, నవంబర్ – డిసెంబర్ మాసాల్లో జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల గురించి కూడా అందరికీ తెలిసిన విషయమే. ఈ మూడు సెషన్లలో కనీసం ఒకటైనా దక్షిణ భారతదేశంలో నిర్వహించాలని దక్షిణాదికి చెందిన వివిధ పార్టీల ఎంపీలు అభిప్రాయపడుతున్నారు. వారులో కొందరు రెండు సమావేశాలను దక్షిణాదిన నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో

ఇటు చలి, అటు వేసవి రెండూ కూడా భరించలేని స్థాయిలోనే ఉంటాయి. వర్షాకాల సమావేశాలు జరిగే సమయంలో అత్యధిక ఉక్కపోతను ఎదుర్కోవాల్సి ఉంటే, శీతాకాల సమావేశాల్లో తీవ్రమైన చలితో పాటు ప్రాణాంతక స్థాయిలో వాయు కాలుష్యం ఉంటుంది. ఈ పరిస్థితుల్లో ఈ రెండు సెషన్లను దక్షిణ భారతదేశంలో నిర్వహించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రతిపాదించారు. ఇప్పటికే ఆయన ట్విట్టర్ ఖాతాలో ఈ మేరకు ఓ పోస్టు చేసిన ఆయన.. దక్షిణాదిన పార్లమెంట్ సమావేశాలు నిర్వహించడం ద్వారా జాతీయ సమైక్యత మరింత పెంపొందుతుందని వ్యాఖ్యానించారు.

గురుమూర్తి పోస్టులో భారత రాజ్యాంగ రూపశిల్పి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భాష ప్రయుక్త రాష్ట్రాల ఆలోచనలు పుస్తకంలో ఈ అంశాన్ని లేవనెత్తారని గుర్తుచేశారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి సైతం పార్లమెంట్ సమావేశాల నిర్వహణ విషయంలో ఉదారంగా ఉండాలని సూచించినట్టు ఆయన పేర్కొన్నారు. 1968లో స్వతంత్ర ఎంపీగా ఉన్న ప్రకాశ్ వీర్ శాస్త్రి ఏకంగా ఈ విషయంపై ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లు కూడా పెట్టారని గుర్తుచేశారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే ఈ అంశాన్ని ఆయన లోక్‌సభలో లేవనెత్తేందుకు ఎంపీ గురుమూర్తి ప్రయత్నిస్తున్నారు. జీరో అవర్‌లో చర్చ కోరుతూ ఆయన నోటీసులు ఇచ్చేందుకు కూడా సిద్ధమయ్యారు. గురుమూర్తి ప్రయత్నాన్ని తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ (భువనగిరి) చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశంసించారు. తమ పార్టీ అధిష్టానంతో చర్చించి ఈ విషయంపై తాను కూడా తన వంతు సమర్థించే ప్రయత్నం చేస్తానని చెప్పారు.

పలు రాష్ట్రాల్లో రెండు నగరాల్లో అసెంబ్లీ సమావేశాలు

ప్రాంతీయ అసమానతలు, సెంటిమెంట్లను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ సమావేశాలను రాజధానితో పాటు మరో నగరంలో కూడా నిర్వహిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకు ఆనుకుని ఉన్న కర్ణాటక, మహారాష్ట్రలే ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. కర్ణాటక రాజధాని బెంగళూరు రాష్ట్రానికి దక్షిణ భాగాన ఒక మూలకు ఉంటుంది. ఉత్తర కర్ణాటక వాసుల సెంటిమెంటుతో పాటు మరికొన్ని అంశాలను దృష్టిలో పెట్టుకున్న ఆ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరాన ఉన్న బెళగావిలో కూడా అసెంబ్లీ సమావేశాల్లో ఒక సెషన్ నిర్వహిస్తోంది. మహారాష్ట్ర రాజధాని ముంబై నగరం రాష్ట్రానికి పశ్చిమ దిక్కున అరేబియా సముద్రతీరంలో ఉంటుంది. రాష్ట్రంలో చాలా ప్రాంతాలకు ఇది దూరంగా ఉంటుంది. అందుకే రాష్ట్రానికి తూర్పున విదర్భ ప్రాంతంలో ఉన్న నాగ్‌పూర్ నగరంలో ఒక సెషన్ నిర్వహిస్తోంది. ఉత్తర భారతదేశంలో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి చిన్న రాష్ట్రాల్లో సైతం రాజధానితో పాటు మరో నగరంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. హిమాచల్ రాజధాని సిమ్లాతో పాటు ధర్మశాలలో అసెంబ్లీ భవనాలు ఉన్నాయి. ఉత్తరాఖండ్ రాజధానిగా ఉన్న డెహ్రాడూన్‌తో పాటు గైర్‌సైనీలో కొత్తగా అసెంబ్లీ, సచివాలయం భవనాలను నిర్మించారు. జమ్ము–కాశ్మీర్‌కు అధికారికంగానే శ్రీనగర్, జమ్ము నగరాలు రాజధానిగా కొనసాగుతూ రెండు నగరాల్లోనూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో దేశంలో దక్షిణ భారతదేశంలో పార్లమెంట్ సమావేశాల్లో ఒకట్రెండు సెషన్లను నిర్వహించాలన్న డిమాండ్ సహేతుకంగా కనిపిస్తోంది.

డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం

త్వరలో దేశవ్యాప్తంగా జరగబోయే నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేయనుంది. ఇప్పటి వరకు 543 మంది సభ్యులున్న లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల వాటా 134. అంటే మొత్తం సంఖ్యలో 24.6% వాటా దక్షిణాది రాష్ట్రాలు కలిగి ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు, పుదుచ్చేరి వంటి కేంద్ర పాలిత ప్రాంతాలు ఈ పరిధిలో ఉన్నాయి. అంటే ప్రతి నలుగురు ఎంపీల్లో ఒకరు దక్షిణ భారతదేశానికి చెందినవారని ఈ లెక్క చెబుతోంది. 1971 నాటి జనాభా లెక్కలను అనుసరించి ఏ రాష్ట్రంలో ఎన్ని పార్లమెంట్ స్థానాలు ఉండాలన్నది నిర్ణయించారు. అయితే ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం జనాభా నియంత్రణ కోసం తీసుకొచ్చిన కుటుంబ నియంత్రణ పథకాన్ని దక్షిణాది రాష్ట్రాలు కఠినంగా అమలు చేస్తే, ఉత్తరాది రాష్ట్రాలు నేటికీ ఏ కోశానా అమలు చేయడం లేదు. దీంతో జనాభా పెరుగుదలలో ఉత్తర – దక్షిణ ప్రాంతాల మధ్య తేడా చాలా పెరిగింది. పార్లమెంట్ స్థానాల సంఖ్య పెంచకుండా ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను తాజా జనాభా గణాంకాల ప్రకారం విభజిస్తే దక్షిణాది రాష్ట్రాల సంఖ్యాబలం 134 నుంచి 108కి పడిపోతుంది. ప్రాతినిధ్యం శాతం చూస్తే 20% కి తగ్గుతుంది. అంటే ప్రతి ఐదుగురు ఎంపీల్లో ఒకరు మాత్రమే దక్షిణాదికి చెందినవారు ఉంటారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కలిపి ఇప్పుడున్న 42 సీట్లలో 8 సీట్లకు కోత పడి 34కే పరిమితం కావాల్సి ఉంటుంది. 39 సీట్లున్న తమిళనాడులో కూడా 8 సీట్లు కోతపడి 31కి పరిమితం కావాల్సి ఉంటుంది. కేవలం 20 సీట్లే ఉన్న కేరళలో కూడా 8 సీట్ల కోత పడి 12కే పరిమితం కావాల్సి ఉంటుంది. కర్ణాటకలో జనాభా పెరుగుదల మిగతా దక్షిణాది రాష్ట్రాల కంటే కాస్త మెరుగ్గా ఉంది కాబట్టి 28 సీట్లున్న ఆ రాష్ట్రంలో 2 సీట్లు మాత్రమే కోతపడుతున్నాయి.జనాభా నియంత్రణతో అభివృద్ధి సాధించి అత్యధిక మొత్తంలో పన్నులు చెల్లిస్తూ.. ఐటీ వంటి రంగం ద్వారా అత్యధిక ఆదాయాన్ని గడించిపెడుతున్న దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వంలో సరైన ప్రాతినిధ్యం అన్నదే లేకుండా పోతుంది. ఈ అన్యాయంపై దక్షిణాది రాజకీయ పార్టీలు ఇప్పటికే గళమెత్తి నినదిస్తున్నాయి. తమిళనాడు సీఎం స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంటి నేతలు పిల్లల సంఖ్యను ఇద్దరికే పరిమితం చేయకుండా పెంచాలంటూ ప్రోత్సహించడం వెనుక కారణం కూడా ఇదేనని స్పష్టంగా అర్థమవుతుంది. ఈ పరిస్థితుల్లో దక్షిణాది ఎంపీల నుంచి మొదలైన పార్లమెంట్ సమావేశాల డిమాండ్ చర్చనీయాంశంగా మారింది.

ఏ నగరానికి అవకాశం?

ఒకవేళ ఆ సమావేశాలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధపడితే.. అందుకు హైదరాబాద్, బెంగళూరు నగరాలు పోటీ పడతాయి. వీటిలో హైదరాబాద్ మహానగరం అనధికారికంగా దేశ 2వ రాజధానిగా ఉంది. భారత రాష్ట్రపతికి రాష్ట్రపతి భవన్ వెలుపల ఎక్కడైనా అధికారిక నివాసం ఉందంటే అది హైదరాబాద్‌లోనే (రాష్ట్రపతి నిలయం) ఉంది. అనేక రక్షణ రంగ సంస్థలు, పెద్దైన కంటోన్మెంట్ వ్యవస్థ హైదరాబాద్‌లో ఉన్నాయి. ఇవన్నీ హైదరాబాద్ నగరానికి సానుకూల అంశాలు. వర్షాకాల, శీతాకాల సమావేశాలు నిర్వహించేందుకు హైదరాబాద్ నగర వాతావరణం కూడా అనుకూలంగా ఉంటుందంటున్నారు నిపుణులు.

ఇలా మాట్లాడితే...

ఎవరు మాత్రం పడిపోరు..!

సీఎం రేవంత్ రెడ్డి మొహబ్బత్ కీ దుకాన్

టి మీడియా, డిసెంబర్ 1,మహబూబ్‌నగర్ :

జిల్లా అమిస్తాపూర్‌లో జరిగిన రైతు పండుగ కార్యక్రమంలో.. సీఎం రేవంత్ రెడ్డి తనదైన మార్క్ చూపించారు. తన స్పీచ్‌లో సీనియర్లకు ఫుల్ మార్క్స్ వేశారు. సీనియర్ మంత్రులతో పోలిస్తే తాను జూనియర్‌ని అని చెప్పుకుంటూనే, పాలమూరు బిడ్డ సీఎం అవడానికి సీనియర్ల సహకారమే కారణమంటూ వారిని ఆకాశానికి ఎత్తేశారు. వయసులో చిన్నవాడిని అయినా.. మీ ఆశీర్వాదంతో సీఎం కుర్చీ పాలమూరు బిడ్డకు ఇచ్చారంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఏనాడు మంత్రిగా, కేంద్ర మంత్రిగా పనిచేయలేదన్నారు.. అయిప్పటికీ.. సీనియర్లు తనను ఆదరించారంటూ తన మార్క్ ప్రసంగంతో సీఎం అందరిని ఆకట్టుకోవడంతోపాటు.. కాంగ్రెస్ కేడర్ సరికొత్త జోష్నిపారు..రైతులకు బోనస్ ప్రకటించిన ఘనత, మంత్రి ఉత్తమ్‌కే దక్కుతుందన్నారు రేవంత్ రెడ్డి.. ఆయన మన పాలమూరు అల్లుడు అంటూ పొగడ్తలతో ముంచెత్తారు.అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే రైతు రుణమాఫీ చేయగలిగామంటే అదంతా డిప్యూటీ సీఎం, మంత్రి భట్టి విక్రమార్క చలవేనంటూ రేవంత్ రెడ్డి ప్రశంసించారు. పాలమూరు అంటేనే మల్లు కుటుంబం అంటూ ఎంపీ మల్లు రవి, మంత్రి భట్టి విక్రమార్కలపై ప్రశంసల జల్లు కురిపించారు సీఎం రెవంత్ రెడ్డి..మంత్రి దామోదర అంటే తనకు ఇష్టం కాబట్టే%ొ%జిల్లాకు ఇన్‌చార్జిగా పెట్టుకున్నానంటూ మనసులో మాట బయటపెట్టారు రేవంత్ రెడ్డికేకే గారు%ొ%మీ అనుభవం అంతా లేదు నా వయసు. సీనియర్ మంత్రుల సహకారం లేకుంటే అభివృద్ధి అస్సలు సాధ్యం కాదంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.. మీ చప్పట్లే పాలమూరు అభివృద్ధికి మనం చేసే విజ్ఞప్తి అంటూ.. ప్రజల చేత సీనియర్లకు చప్పట్లు కొట్టించారు రేవంత్ రెడ్డి..పాలనలో.. అలా సహకరిస్తున్నారంటూ, క్రెడిట్ అంతా సీనియర్లకే అప్పగించారు సీఎం రేవంత్. టీ కాంగ్రెస్ పుస్తకంలో మొహబ్బత్ కీ దుకాన్ చాప్టర్‌కి శ్రీకారం చుట్టడంతోపాటు.. తనదైన మార్క్ ఏంటో చూపించారు సీఎం రేవంత్ రెడ్డి.. ఇలా అయితే.. ఎవరు మాత్రం పడిపోరు.. అంటూ తెలంగాణ కాంగ్రెస్ కేడర్ లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగంపై చర్చ కొనసాగుతోంది..

జగన్ అండతోనే పోర్ట్ నుంచి రేషన్ బియ్యం తరలింపు

- మంత్రి నాదెండ్ల మనోహర్

టీ మీడియా,డిసెంబర్ 1,విజయవాడ

: రేషన్ బియ్యం అక్రమ రవాణాలో ఎంత పెద్ద వారు ఉన్నా వదిలే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు మంత్రి నాదెండ్ల మనోహర్. కాకినాడ పోర్ట్ వద్ద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో ఎన్నో అంశాలు వెలుగులోకి వచ్చాయని, దేశ భద్రతకు భంగం కలిగించేలా అక్కడ స్మగ్లింగ్జరుగుతుందని పేర్కొన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. , కూటమి ప్రభుత్వంలో మంత్రిగా తాను తెనాలి నియోజకవర్గంలో పౌరసరఫరాల శాఖ గోడౌన్‌లో తనిఖీ చేశామని, ఆ తరువాత తనిఖీల్లో కూడా తూకాల్లో తేడాలు ఉన్నాయని చెప్పారు.ఇక, 51,427 మెట్రిక్ టన్నుల బియ్యం కాకినాడలో తనిఖీల్లో పట్టుకున్నామన్నారు. 13 కంపెనీలపై కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు. దీంతో వారు కోర్టుకు వెళ్లి బియ్యం విడుదలకు ఆదేశాలు తెచ్చారని.. వారి నుంచి

కిలోకి 43.50 వొప్పున ధర కట్టి బియ్యం వెనక్కి ఇచ్చామని మంత్రి తెలిపారు.కాకినాడలో అసలు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొందని.. గత ఐదేళ్లల్లో కాకినాడ పోర్టులోకి ఒక్కరూ కూడా వెళ్లలేదని నాదెండ్ల అన్నారు. జగన్ సిఎంగా ఉన్నప్పుడు డోర్ డెలివరీ పేరుతో 969 వాహనాలు కొని, రూ.16 వేల కోట్లు వృధా చేశారని మంత్రి ఆరోపించారు. గతంలో రేషన్ షాపుల ద్వారా పంపిణీ పదిహేను రోజులు సాగేదని, ఈ వ్యాన్ల ద్వారా జిల్లాల వారీగా ఒక నెట్ వర్కు ఏర్పాటు చేశారని, కిలో పది రూపాయల చోప్పున ప్రజల నుంచి రేషన్ బియ్యం కొని స్మగ్లింగ్‌కు పంపుతున్నారని అన్నారకాకినాడ పోర్ట్ నుంచి బియ్యం ఎగుమతి బాగా జరిగిందని.. అరవిందో నుంచి పోర్ట్ లాక్కుని మరీ బియ్యం ఎమతి చేశారని.. 23,51,218 కృష్ణపట్నం, 38,2000 మెట్రిక్ టన్నులు విశాఖ నుంచి పంపారని.. కాకినాడ పోర్ట్ నుంచి కోటి 30,18, 400 మెట్రిక్ టన్నుల బియ్యం.. అంటే సుమారు 48,537 కోట్ల రూపాయల విలువ చేసే బియ్యం ఎగుమతి చేశారని మంత్రి అన్నారు.దీని వెనుక ఎవరు న్నారో బయటకు లాగుతున్నామని చెప్పారు.గత ప్రభుత్వంలో ఇంత అవినీతి జరిగితే జగన్‌కు తెలియకుండా ఉంటుందా.. అని మంత్రి మనోహర్ ప్రశ్నించారు. కార్పొరేట్ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కెవి రావు కుటుం బాన్ని బెదిరించి 41శాతం వాటా రాయించుకున్నారని, పోర్ట్‌ను పూర్తి గా లాక్కుని ఈ విధంగా దందా చేయడానికి దేశ భద్రతను కూడా పక్కన పెట్టారని విమర్శించారు. భద్రత లేని పోర్ట్‌లో గంజాయి, మారణాయిధాలు రావని ఎలా చెబుతారని మంత్రి ప్రశ్నించారు. పవన్ ఇవే అంశాలను ప్రస్తావి స్తే వైఎస్సార్‌సీపీ నాయకులు ఎందుకు భుజాలు తడుముకుంటు న్నారన్నారు. గతంలో బియ్యం అక్రమాలు జరిగినా ఈ స్థాయిలో ఎప్పుడూ లేదని, గత ముదేళ్లల్లో కోటీ 31 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి చేశార న్నారు. కరోనా సమయంలో 6,300 కోట్ల రూపాయల బియ్యం తరలించారని, వ్యవస్థలను వారి గుప్పెటలో పెట్టుకుని అధికారులను వాడుకున్నారని ఆరోపించారు. అరబిందోకి అసలైనా బాస్ ఎవరో ఇప్పుడు తెలుస్తుందని, దీనిపై కన్నుబాబు, ద్వారంపూడి అప్పుడు ఎందుకు మాట్లాడడంలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. ఇన్ని కోట్ల అవినీతి జరిగితే గత పాలకులకు తెలియ దంటే నమ్మాలా.. నిజంగా తెలియలేదంటే%ొ% అది గత ఐదేళ్లుగా ప్రభుత్వం అసమర్థత కాదా.. అని నిలదీశారు.రేషన్ బియ్యం మాఫీయా జగన్ హయాం లొ రెచ్చిపోయిందని, జగన్ పోర్ట్‌ను తన ఆధీనంలోకి ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. బెదిరించి, భయపెట్టి అరబిందో కు పార్టనర్ షిప్ కట్టపెట్టారని అన్నారు.ఈ అక్రమ రవాణా అరికట్టేందుకు తమ వంతుగా ఇందుకోసం చాలా కృషి చేస్తున్నామని చెప్పారుసముద్రం లోకిపవన్ కళ్యాణ్ అంత లోపలకి వెళ్లారంటే అది ప్రజల కోసమేనని అన్నారు. పేదల బియ్యం కాపాడాలనే తపనతో తాము పని చేస్తున్నామని, వ్యవస్థలను మార్చడానికి తాము కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటామని, దళారుల వ్యవస్థను కూడా పూర్తి గా అరిక ట్టాలని అన్నారు. ఈ ప్రక్షాళనలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సహకారం అందిస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు

భారీ ఎన్‌కౌంటర్..

ఏడుగురు మావోయిస్టుల మృతి

ఏరియా కమిటీ కార్యదర్శి బద్రు సహా

టి మీడియా, డిసెంబర్ 1,ములుగుబ్యూర3 :

అడవిలో అలజడి దండకారణ్యం ఒక్కసారిగా దద్దరిల్లుతోంది.. తుపాకుల మోతలతో రక్తమోడుతోంది. పచ్చని అటవీప్రాంతం ఎరుపెక్కుతోంది. ఇటీవల ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతం వరుస ఎన్‌కౌంటర్లతో రక్తసిక్తమయిన విషయం తెలిసిందే.. తాజాగా.. తెలంగాణలోని ములుగు జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ములుగు జిల్లాలోని ఎటునాగారం మండలం చల్వాక సమీప అడవుల్లో మావోయిస్టు %-% గ్రేహౌండ్స్ బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.. ఈ భారీ ఎన్ కౌంటర్‌లో బద్రు (35), మధు (43), కరుణాకర్ (22), జై సింగ్ (25), కిషోర్ (22), కామేష్ (23), జమున (23), ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. మావోయిస్టు నేత భద్రత తోపాటు మృతుల్లో మరికొందరు కీలక నేతలు ఉన్నట్లు తెలుస్తోంది.. సరిగ్గా వారం రోజుల క్రితం ఇద్దరు ఆదివాసీలను ఇన్ఫార్మర్ నెపంతో మావోయిస్టులు, పంచాయతీ కార్యదర్శి, అతని అన్నను హత్య చేశారు. వారం తిరగకముందే.. ఏడుగురు మావోయిస్టులను ఎన్కౌంటర్ లో చనిపోయారు..ఆదివాసీల హత్య అనంతరం అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు భారీ కూంబింగ్ నిర్వహించారు.. ఈ క్రమంలోనే.. చల్వాక సమీప అడవుల్లో పోలీసు జవాన్లకు.. మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. పోలీసులపైకి కాల్పులు జరపడంతో.. గ్రేహౌండ్స్ బలగాలు తిరిగి కాల్పులు జరిపారు. ఘటనాస్థలంలో రెండు %ూఖ%-47 రైఫిల్స్, భారీ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇల్లందు–నర్సంపేట ఏరియా కమిటీ హతమైనట్లు పేర్కొంటున్నారు.ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

ఢిల్లీలో ఒంటరిగానే పోటీ చేస్తాం

టి మీడియా, డిసెంబర్ 1,న్యూఢిల్లీ :

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. ఆదివారం మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తు ఉండదని అన్నారు. శనివారం తనపై జరిగిన లిక్విడ్ దాడిపై కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాపై విరుచుకుపడ్డారు. తాను ఢిల్లీ శాంతిభద్రతల సమస్యను లేవనెత్తాను, కేంద్రమంత్రి అమిత్ షా ఈ విషయంలో చర్యలు తీసుకుంటారని ఆశించానని అన్నారు. కానీ, దానికి బదులు పాదయాత్రలో తనపైనే దాడి జరిగిందని అన్నారు. ఓ వ్యక్తి తనపై లిక్విడ్ విసిరారని, అయితే ప్రమాదకరం కాదని అన్నారు. ఒకవేళ హానికరమైతే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తాము ప్రజాసమస్యలను లేవనెత్తామని అన్నారు. గ్యాంగ్‌స్టర్లను అదుపులోకి తీసుకోవాలని, తమని ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని ప్రశ్నించారు. నిన్న మన ఎమ్మెల్యే ఒకరు అరెస్టయ్యారని, ఆ ఎమ్మెల్యేను కూడా గ్యాంగ్‌స్టర్లు వేధించారని అన్నారు. కపిల్ సంగ్వాన్ నుండి తనకు కాల్స్ వస్తున్నాయని ఢిల్లీ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారని అన్నారు.

ప్రజాపాలన పై వ్యాస రచన పోటీ లు

టీ మీడియా,డిసెంబర్ 1,వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తేదీ అదివారంకె మద్దిలేటీ ఎంఈఓ వనపర్తి ఆధ్వర్యంలో ఎంఆర్సి వనపర్తి నందు తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలంలో చేప్పటిన

మిగతా 3లో..

పత్తి రైతుకు ఇ-క్రాప్ చిక్కులు!

- కొనుగోలుకు నిరాకరిస్తున్న అధికారులు
- ఎకరాకు రూ.6 వేలు నష్టం

టి మీడియా, డిసెంబర్ 1,విజయనగరం :

ఈ చిత్రంలో కనిపిస్తున్న రైతు పేరు కొసిరెడ్డి సూర్యనారాయణ. దత్తిరాజేరు మండలం పాచలవలసకు చెందిన ఈయన మరడాం రెవెన్యూ పరిధిలో తనకున్న అర ఎకరం భూమిలో ఈ ఏడాది పత్తి సాగు చేశారు. అంతా వర్షాధార భూమే. ఈ ఏడాది వర్షాలు అనుకూలించడంతో ఇప్పటి వరకు సుమారు ఐదు క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చింది. వారం రోజుల క్రితం రామభద్రపురం మండలంలోని ముచ్చర్లవలస పత్తి జిన్నింగ్ మిల్లు (కొనుగోలు కేంద్రం)కు తీసుకెళ్లారు. 'మీరు పత్తి సాగు చేసినట్టు ఇ-క్రాప్ నమోదు కాలేదు. కొనుగోలు చేయడం కదరదు' అంటూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ), మార్కెటింగ్ శాఖ సిబ్బంది తేల్చి చెప్పారు. దీంతో, ఆయన తీసుకెళ్లిన వాహనంలోనే పత్తిని తిరిగి వెనక్కి తీసుకెళ్లారు.

ఈ చిత్రంలో కనిపిస్తున్న రైతు పేరు గవిరెడ్డి సత్యనారాయణ. బాడంగి మండలం పిన్నవలసకు చెందిన ఈయన ఈ ఏడాది 1.50 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ఇప్పటి వరకు సుమారు 4.30 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చింది. దీన్ని తీసుకుని ముచ్చర్లవలసలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి వెళ్లారు. ఇ-క్రాప్ పోర్టర్‌లో పరిశీలించిన అక్కడి ప్రభుత్వ అధికారులు 'మీరు పత్తి సాగు చేసినట్టు ఇ-క్రాప్ నమోదు అయినప్పటికీ ప్రస్తుతం 2.30 క్వింటాళ్లు విక్రయానికి మాత్రమే అనుమతి ఉంది. మిగిలిన పత్తి డిసెంబర్‌లో విక్రయించుకోవాలి' అని చెప్పారు. దీంతో, ఎలిజిబిలిటీ ప్రకారం 2.30 క్వింటాళ్లు రూ.7 వేల చొప్పున, మిగిలిన రెండు క్వింటాళ్ల పత్తిని అదే మిల్లు ఆవరణలో ఉన్న ఓ ప్రైవేటు ఏజెంటుకు రూ.6,300 లెక్కన తెగనమ్ముకోవాల్సి వచ్చింది.

వీరితోపాటు పాచలవలసలోని సుంకరి మధుసూధనరావు, పిన్నవలసలోని కర్రి ఆంజనేయులు సహా జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో వేలాది మంది పత్తి రైతులు ఇటువంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. అధికారులు ఇ-క్రాప్‌లో నమోదు చేయకపోవడం, ని'బంధనాలు, కొర్రీల వల్ల ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. వారు రూ.1,200 నుంచి రూ.1,500 వరకు తక్కువకు కొంటున్నారు. దీంతో, ఎకరా ఒక్కంటికీ ఆరు వేల రూపాయలకుపైగా రైతులు నష్టపోవాల్సి వస్తోంది.

ఒకే ఒక్క కొనుగోలు కేంద్రం

ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఒక్క కొనుగోలు కేంద్రం మాత్రమే ఏర్పాటు చేశారు. ఇది కూడా రామభద్రపురంలోని ఓ ప్రైవేటు మిల్లులో. జిల్లాలోని శివారు ప్రాంతాల నుంచి ఇక్కడికి పత్తి తీసుకురావడానికి వ్యయప్రయాసకు గురికావాల్సి వస్తోంది. అటు భామిని, ఇటు వేపాడ నుంచి ఇక్కడికి పత్తిని తీసుకురావడానికి ఎక్కువ సమయం పడుతోంది. వేల రూపాయలు రవాణా ఛార్జీలు భరించాల్సి వస్తోంది. తీరా అక్కడికి వెళ్లాక కొనుగోలు చేస్తారనే గ్యారంటీ ఉండకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించక తప్పడం లేదు. పత్తి సాగు విస్తీర్ణం ఇ-క్రాప్‌లో నమోదు మొదలుకుని, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడమే ఇందుకు కారణమని రైతులు, రైతు సంఘాల నాయకులు అంటున్నారు.

కొన్నది 1,140 క్వింటాళ్లే

అధికారిక లెక్కల ప్రకారం విజయనగరం జిల్లాలో మొత్తం 4,685 మంది రైతులు 4,137 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ఎకరాకు తక్కువలో తక్కువ ఐదు క్వింటాళ్ల దిగుబడి వచ్చిందనుకున్నా సుమారు 23,425 క్వింటాళ్ల దిగుబడి వచ్చినట్టు లెక్క. ఇప్పటి వరకు 138 మంది రైతుల నుంచి 1,140 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేసినట్టు మార్కెటింగ్ శాఖ ఎడి లెక్కలు చూపిస్తున్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోనూ ఇదే పరిస్థితి ఉంది.

రక్తదానం చేద్దాం.. ప్రాణదాతలు అవుదాం..

- ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్!

టీ మీడియా,డిసెంబర్ 1,గోదావరిఖని :

స్వతంత్రం కోసం బ్రిటిష్ వారిపై మొట్టమొదటిగా కదం తొక్కిన హజరత్ టిప్పు సుల్తాన్ 274 వ జయంతి దినోత్సవం సందర్భంగా రామగుండం కార్పొరేషన్ ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని లేబర్ కోర్టు దగ్గర నూరాని అరబిక్ స్కూల్లో మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు షేక్ హాజీ అలీ హాజరయ్యారు.హాజీ అలీ ఈ సందర్భంగా మాట్లాడుతూ...రక్తదానం ప్రాణదానంతో సమానమని,తల్లిదండ్రులు జన్మనిస్తే మీ రక్తదానం పునర్జన్మనిస్తుందని తెలిపారు. రక్తదానం ప్రమాద బాధితుల ప్రాణాలను నిలబెడుతుందని, రక్తం అందించడమే అసలైన మానవత్వం అని,అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని అన్నారు. కుల మతాలకు అతీతంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సభ్యులకు షేక్ హాజీ అలీ అభినందనలు తెలియజేశారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ట్రస్టు వైద్యులు,పట్టణ ప్రము ఖులు,యువకులు, రక్త దాతలు,రక్తదానం శిబిరంలో దాదాపు 150 మందికి పైగా దాతలు రక్తం ఇవ్వడానికి ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మీరు జాకీర్ అలీ,ఉపాధ్యక్షులు సయ్యద్ జానీ యార్డ్స్, జాకీర్ హుస్సేన్,జనరల్ సెక్రెటరీ షేక్ హుస్సేన్ (బాజీ),జాయింట్ సెక్రెటరీ మోబిన్, హుస్సేన్, కోశాధికారి మోయిన్,చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మునివర్, సభ్యులు అడ్వకేట్ శానవాస్, రియాజ్ బేగ్,ఖాసీం, షరీఫ్,లేఖత్,మీరు ఫయాజ్ అలీ, తాజ్, టిప్పు,అఫ్జల్,రహమత్, షఫీ ఆటో,సయ్యద్ గౌస్,తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో మంత్రి సీతక్క...

- ఆలయంలో ప్రత్యేక పూజలు

టి మీడియా, డిసెంబర్ 1,శ్రీశైలం:

నంద్యాల జిల్లా శ్రీశైలం శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామివారిని తెలంగాణ మంత్రి సీతక్క దర్శించుకుని పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారి దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న మంత్రి సీతక్కకు ఆలయ పీఆర్ఓ శ్రీనివాసులు అర్చకులు వేదపండితులు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సీతక్క అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు స్వామి అమ్మవారి జ్ఞాపికను అందజేయగా అర్చకస్వాములు వేదపండితులు శాస్త్రోక్తంగా ఆశీర్వచనలిచ్చి తీర్థప్రసాదాలను అందించారు. కార్తీకమాసం ముగియడంతో నేడు అమావాస్య గడియాలు రావడంతో మంత్రి సీతక్క శ్రీశైలం శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి వారిని దర్శించుకున్నారు. ఆమె వెంట అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, శ్రీశైలం టీడీపీ నాయకులు ఉన్నారు.

పోలీస్ కిష్టయ్య విగ్రహం ప్రతిష్టాపన చేయాలి

- కుటుంబానికి ఉద్యోగ కల్పించాలి

టీ మీడియా, డిసెంబర్ 1, వనపర్తి బ్యూరో :

తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నిజామాబాద్ జిల్లా కామారెడ్డి పట్టణ నడిబొడ్డున పోలీస్ డ్యూటీలో ఉండి సెల్ టవర్ ఎక్కి, నా... ఈ... చావుతోనైనా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ సర్వీస్ తుపాకీతో కనతపై కాల్చుకొని వీర మరణం పొంది తెలంగాణ తొలి అమరుడైన పోలీస్ పుట్టగొక్కుల కిష్టయ్య ముదిరాజ్, ప్రత్యేక తెలంగాణ వస్తే వెనుకబడిన తరగతుల వారు వెనుకబడిన జాతుల వారు ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందుతారని, బడుగు బలహీన వర్గాల స్థితిగతులను చూస్తూ భరించలేక ఆత్మ బలిదానానికి పూనుకున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కొరకు పోలీస్ కిష్టయ్య వీర మరణాన్ని గుర్తింపుగా తెలంగాణ ప్రభుత్వాలు అధికారికంగా వర్ధంతి జయంతి వేడుకలు నిర్వహించాలని, అదే విధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు అమరుడైన పుట్టకొక్కల పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ విగ్రహం పోలీసులకు స్ఫూర్తిగా ప్రతి పోలీస్ స్టేషన్ ఆవరణంలో విగ్ర ప్రతిష్టాపన చేయాలని, పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ కుటుంబాన్ని ఆర్థికంగానూ వారి కుటుంబానికి ఉద్యోగ కల్పిస్తూ ఆదుకోవాలని టిఆర్ఎస్ నాయకులు కోరారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొలెముని లక్ష్మయ్య ,వాకిటి శ్రీధర్ , డాక్టర్ పగిడాల శ్రీనివాస్ , నందిమల్ల అశోక్ , పుట్ట బాలరాజు, నందిమల్ల యాదయ్య , రాగి వేణు , ఎర్ర మన్యం , జానంపేట శ్రీనివాసులు , ఉందేకోటి నాగేంద్ర , బొలెముని కృష్ణయ్య , ఉందే కోటి లక్ష్మయ్య , నందిమల్ల రమేష్ , పిట్టల శ్రీనివాస్, దూడల రమేష్ , సంతోష్ , రంగం కిష్టయ్య , ఆంజనేయులు , అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘోర ప్రమాదం.. ముగ్గురు వైద్యుల మృతి

టి మీడియా, డిసెంబర్ 1,అనంతపురం :

అనంతపురం జిల్లాలోని విడపనకల్లు వద్ద ఆదివారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కారు అదుపు తప్పి చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో వైద్యులు ముగ్గురు మృతి చెందారు. మరో వ్యక్తికి తీవ్రగాయాలు కాగా.. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతులను బళ్లారికి చెందిన ఓపీడీ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు యోగేశ్, గోవిందరాయ, అమరేశ్‌గా గుర్తించారు. వీరంతా హాంకాంగ్ విహారయాత్రకు వెళ్లి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.రక్తదానం చేద్దాం.. ప్రాణదాతలు అవుదాం..

షాపింగ్ మాల్ లేబర్ ఆక్ట్ చట్టాలను అనుసరించాలి

- ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్

టీ మీడియా, డిసెంబర్ 1, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో గల అన్ లిమిటెడ్ షాపింగ్ మాల్, రిలయన్స్ ట్రెండ్ షాపింగ్ మాల్ లో పని చేస్తున్న కార్మికులకు, లేబర్ యాక్ట్ ప్రకారం కనీస వేతనాలు, డ్యూటీ అవర్స్, సరియైన వసతులు, అదేవిధంగా ఉద్యోగ భద్రత , పిఎఫ్ / ఈఎస్ఐ ఇన్సూరెన్స్ లు అమలు అవుతున్నాయా లేదా అనే విషయాల గురించి తెలుసుకుంటూ షాపింగ్ మాల్ యాజమాన్యం వారికి లేబర్ ఆక్ట్ చట్టాల నిబంధనలను అనుసరించి అమలు చేసే విధంగా చూడగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జిటి. శ్యామ్ , జిల్లా ఉపాధ్యక్షులు బాల ముకుంద ,జిల్లా జనరల్ సెక్రెటరీ గద్వాల ఆంజనేయులు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్ల శైలెన్ కుమార్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

టీ మీడియా, డిసెంబర్ 1, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలో 25 వ వార్డుకు చెందిన వడ్ల భాస్కర్ అదివారం మరణించడం జరిగింది. స్థానిక కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, కౌన్సిలర్స్ విభూతి నారాయణ, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ , వినోద్, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్వారపోగు వెంకటేష్, అందరూ కలిసి మరణించిన వడ్ల భాస్కర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలం పరిశీలన

టీ మీడియా, డిసెంబర్ 1, వనపర్తి బ్యూరో :

వనపర్తి నియోజకవర్గంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు కొర్లగోడు మిట్టమీద అయ్యప్ప టెంపుల్ పక్కన పీర్లగుట్ట పైన అమృత్ స్కీం ద్వారా నూతన 500 కేఎల్ వాటర్ ట్యాంకు కు స్థలాన్ని పరిశీలించిన వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ , వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్తల లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు, లక్ష్మి రవి యాదవ్, వినోద్ , సమీర్ అమృత్ స్కీం అధికారులు మున్సిపల్ డీఈ, ఏఈ ప్రభుత్వ అధికారులు పాల్గొని స్థలాన్ని పరిశీలించారు.

ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం

టీ మీడియా, డిసెంబర్ 1, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని చింతల ఆంజనేయ స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా వనపర్తి పట్టణ అధ్యక్షుడు అశ్విని చంద్రకుమార్ చందన ఆధ్వర్యంలో ఆకు పూజ అభిషేకం, పల్లకి సేవ, అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ నాయి బ్రాహ్మణులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో హాస్టల్ తనిఖీలు

టీ మీడియా, డిసెంబర్ 1, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా గురుకుల బాట ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో తనిఖీలు చేయడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు , డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు గెల్లు శ్రీనివాస్ యాదవ్ సూచన మేరకు బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు వనపర్తి నియోజకవర్గం పరిధిలోని ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల హాస్టల్ ని తనిఖీ చేయడం జరిగింది. అక్కడ విద్యార్థులతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులు చెబుతూ మాకు పురుగుల అన్నం రాళ్ల అన్నం, నీళ్ల చారు టేస్టీ లేని కర్రీస్ అపరిశుభ్రమైన పరిసరాలు, వర్కర్స్ కొరత విద్యార్థులకు రూమ్లు కొరత వలన విద్యార్థులకు క్లాస్ రూమ్ పడకగదిగా మారింది. అదేవిధంగా స్థానికంగా అధికారులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని అదే విధంగా విద్యార్థుల యొక్క కాస్మోటిక్ చార్జీలు(ఆరు నెలలుగా) రావడం లేదు , అదే విధంగా చలికాలం వచ్చిన విద్యార్థులకు స్వెటర్లు దుప్పట్లు ఇంతవరకు అందించలేదు అదేవిధంగా మెనూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు, అధికారులు కొత్త మెనూ ఇంప్లిమెంటేషన్ లేదు అంతేకాకుండా అనేక సమస్యలు ఉన్నాయని విద్యార్థులు బిఆర్ఎస్వి నాయకులతో ఏడుస్తూ సమస్యలు చెబుతుంటే అక్రమంగా పోలీసులు వచ్చి విద్యార్థి నాయకులను బెదిరించడం కేసులు పెడతారని విద్యార్థి నాయకులను బెదిరింపులకు గురి చేస్తున్నారు. బిఆర్ఎస్వి నాయకులు మాత్రం విద్యార్థుల యొక్క బాగే మా ఎజెండా,అని పోలీసులతో వాగ్వాదని దిగడం జరిగింది అనంతరం విద్యార్థులకు ఏ సమస్య ఉన్న ఈ హెల్ప్ లైన్ 8522044336, నెంబర్ కు సంప్రదించండి బిఆర్ఎస్వి నాయకులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం ఇన్చార్జిలుగా గట్టు శివ యాదవ్ , టి అమరేందర్, జిల్లా కోఆర్డినేటర్ హేమంత్ , లక్ష్మణ్ గౌడ్, శివ ప్రసాద్ గౌడ్ సూర్య రెడ్డి , అఖిలేందర్, విశాల్, అజిత్ షరీఫ్, లక్ష్మీకాంత్ తదితరులు టిఆర్ఎస్వి నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ కిష్టయ్య వర్ధంతి

- పాల్గొన్న మొత్తం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

టీ మీడియా, డిసెంబర్ 1, మక్తల్ :

పుట్టకొక్కుల పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర కోసం 01 డిసెంబర్ 2009న కామారెడ్డి పట్టణం నడుబొడ్డున తుపాకీతో కాల్చుకుని తెలంగాణ కోసం అమరుడయ్యాడు. నేడు వారి వర్ధంతి సందర్భంగా మక్తల్ నియోజకవర్గ ముదిరాజ్ భవన్ లో నిర్వహించిన వర్ధంది వేడుకల్లో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించిన స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కానిస్టేబుల్ కిష్టయ్య సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలకు తీవ్ర ఆవేదన చెందేవాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే తమ బతుకులు మారుతాయని పేర్కొంటూ మరణ వాంగ్మూలం రాసుకుని కామారెడ్డి పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ టవర్ ఎక్కిసర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మార్పణం చేసుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి గారు మరియు ముదిరాజ్ సంఘం ముఖ్యనాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కులమత కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొనటం నేరం

- మాస్ లైన్ జనబోజనాలలో వక్తలు

టీ మీడియా,డిసెంబర్ 1,ఖమ్మం బ్యూరో :

ప్రత్యామ్నాయ సంస్కృతి పెంపొందించేందుకు సిపిఐ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఖమ్మంలో మలీదు జగన్ మామిడి తోటలో జరిగిన కుల మతాతీత జన భోజనాలను జయప్రదంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా వక్తలు మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి %బా% రంగారావు విద్యావంతుల వేదిక నాయకులు అంబటి నాగయ్య మాజీ మావోయిస్టు జంపన్న స్పర్శ అధ్యయన వేదిక బాధ్యులు స్పర్శ భాస్కర్ మాట్లాడుతూ ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య కుల మతాలు వైరుధ్యాలను పెంచి రాజకీయ పబ్బం పొందేందుకు కులమతాలను నిలబెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనికి వ్యతిరేకంగా అశేష ప్రజానీకం ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ప్రజలు చైతన్యమైతే పాలకుల ఆటలు సాగవు కనుక ప్రజల మధ్య తప్పుడు చరిత్రను సాంస్కృతిని సమాజ సమాజం ఆమోదించని సనాతన ధర్మాలను పెంపొందిస్తున్నారని వారు అన్నారు అన్నం మెతుకులపై కులాన్ని అంటించి రాజకీయ లబ్ధి పొందేందుకు కుల భోజనాలను పెంపొందిస్తున్నారని వారు రాజ్యాంగం పై ప్రమాణం చేసిన ప్రజాప్రతినిధులు కులమత కార్యక్రమాలు ఎలా పాల్గొంటారు అని వారు ప్రశ్నించారు కులభోజనాలకు పోవడం ఘనంగా చాలామంది భావిస్తున్నారని ఆ బాబా జానికి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య వాదులపై ఉందని అన్నారు మనువాదం పెచ్చరుతున్న ఈ సమాజంలో ప్రజలు ఐక్యతను ప్రదర్శించాలని వక్తలు పిలుపునిచ్చారు ప్రత్యామ్నాయ సంస్కృతిని ప్రోత్సహించేందుకు ఖమ్మం ప్రజలు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని వారి సందర్భంగా గుర్తు చేశారు. ప్రత్యామ్నాయ సంస్కృతికి తెలంగాణ ప్రజలు ఖమ్మం గుమ్మం వైపు చూస్తున్నారని ఈ సాంస్కృతిని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రయత్నించాలని వారు కోరారు

జన భోజనాల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా కళాకారులు ఆడి పాడిన రంజంప చేశారు.వక్తలు జన భోజనాలను ఇంత ఘనంగా నిర్వహించిన మాస్ లైన్ నాయకులని అభినందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు ఆవుల వెంకటేశ్వర్లు సివై పుల్లయ్య అశోక్ సిహెచ్ శిరోమణి ఝాన్సీ కొల్లేటి నాగేశ్వరరావు శోభ కే శ్రీనివాస్ తేజ రాకేష్ మంగతాయ్ లక్ష్మణ్ హనుమంతరావు ఆజాద్ వెంకటేష్ లక్ష్మణ్ బల్లెపల్లి వెంకటేశ్వర్లు ధరణి కృష్ణ లెనిన్ కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో బీజేపీ విజయకేతనం ఎగర వేయాలి

టీ మీడియా, డిసెంబర్ 1, వనపర్తి బ్యూరో :

వనపర్తి మున్సిపాలిటీలో బీజేపీ విజయ కేతనం ఎగర వేయాలని చైర్మన్ దిశగా కౌన్సిలర్ గెలిపించుకోవాలని రామ్ నగర్ కాలనీ ప్రతి వార్డులో ప్రతి బూతులు బిజెపి కార్యకర్తలను తయారు చేయాలని వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో వార్డు కమిటీలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బి శ్రీశైలం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సమాజంలో సంవత్సరం లోనే విఫలం అయిపోయిందని ప్రజలు అర్థం చేసుకొని బిజెపికి ఓటు వేయాలని నిర్ణయించుకోవడం జరిగింది. గత పార్లమెంటు ఎన్నికల్లో వనపర్తి 17వేల పైచిలుకు రావడం దానికి నిదర్శనం. కాంగ్రెస్ 6 గ్యారంటీలు అమలు చేయలేక ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక నోటి కొచ్చిన మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డికి రాబోయే కాలంలో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధమవుతున్నారని తెలిపారు వనపర్తికి వనపర్తిలో నేను చదువుకున్నాను అని వనపర్తిని అభివృద్ధి చేస్తానని ఇంతవరకు మాయమాటలు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధి చేస్తానని చెప్పి ఇంతవరకు దాని ఉసే ఎత్తడం లేదు. సంవత్సర కాలంలో వనపర్తి ఎమ్మెల్యేగా గెలిచిన తడిమేగా రెడ్డి వనపర్తికి నిధులు తెస్తా నిధులు తెస్తా నిధులు తెస్తా అని చెప్పడమే కానీ మాటలు చెప్పి ఇంతవరకు రూపాయి బిళ్ళ కూడా తేలేని పరిస్థితి ఎమ్మెల్యేల పరిస్థితి వనపర్తిలో మున్సిపాలిటీ అద్వాన పరిస్థితిలో ఉన్నది కాబట్టి బిజెపికే ఓటు వేయాలని ఎవరున్నా కౌన్సిలర్గా బిజెపి కౌన్సిలర్ను గెలిపిస్తే రాబోయే కాలంలో ప్రజలకు బిజెపి అండగా ఉంటుందని కాంగ్రెస్కు ఓటు వేస్తే రజాకారుల పాలన వస్తుందని తెలిపినారు. రాబోయే కాలంలో ముమ్మాటికి కాంగ్రెస్కు ఓటు వేయొద్దని పిలుపునివ్వడం జరిగింది. మరి అదే విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలించి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కి ప్రజలకు న్యాయం చేయకుండా గోరాతి ఘోరంగా ఓడిపోయిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు మరి మళ్లీ ప్రజల ముందుకు మేకతోలు కప్పుకొని వచ్చి మాయమాటలు చెప్పి ప్రజల ఓట్లతోనా ముందుకు రావాలని చూస్తున్నారు. కానీ నమ్మొద్దు స్థానిక ఎలక్షన్ల ముందు మాయమాటలు చెప్పడానికి టిఆర్ఎస్ సిద్ధం అవుతుంది. ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత చెరువులు కుంటలు గుట్టలు ఇసుక మాఫియా ఇలాంటి దంధాలు చేసుకో వడానికి మాత్రమే టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని మాయ మాటలు చెప్పి ప్రజల ముందుకు రావడానికి సిద్ధంగా ఉంటుందని వారి మాటలు నమ్మకండి అని రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం పిలుపునివ్వడం జరిగింది. ఈ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తిలో మున్సిపాలిటీ అస్తవ్యస్తంగా ఉందని తీవ్రంగా విమర్శించారు. కేవలం రాజకీయ పార్టీలు కౌన్సిలర్ గా గెలిచి లక్షల రూపాయలు కౌన్సిలర్ కొనుక్కొని చైర్మన్ ప్రజలకు న్యాయం చేయకుండా హైడ్రా అని చెప్పి లక్షల రూపాయలు దండుకున్న మున్సిపల్ కౌన్సిలర్లు అని ఎద్దేవా చేసినాడు.ఈ కార్యక్రమంలో 11వ 13 వ వార్డుల్లో బూత్ కమిటీలు వేయడం జరిగింది. బూత్ అధ్యక్షులు రానా నిఖిల్, బోడ భాస్కర్, బూత్ అధ్యక్షులు జిఎస్టి సతీష్, రాష్ట్ర ఓబిసి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి బత్తిని మధు, వనపర్తి మాజీ కౌన్సిలర

అవినీతి అనకొండ నిఖేష్ కుమార్

- చంచల్‌గూడ జైలుకు తరలింపు
- 200 కోట్లకుపైగా ఆస్తులు

టీ మీడియా,డిసెంబర్ 1,హైదరాబాద్ :

అక్రమాస్తుల కేసులో నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నిఖేష్ కుమార్‌ను ఏసీబీ అరెస్టు చేసింది. అనంతరం ఉదయం జడ్జి ముందు హాజరుపరచగా, 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. దీంతో అధికారులు ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు., శనివారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు ఆయన నివాసంతోపాటు అతడి బంధువులు, స్నేహితుల నివాసాలు, కార్యాలయాల్లో కలిపి మొత్తం 19 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఆస్తులకు సంబంధించిన పలు పత్రాల్ని స్వాధీనం చేసుకున్నారు.సింగిల్ విండో అనుమతుల మంజూరు గురించి విని ఉంటాం.. కానీ, సింగిల్ విండో అవినీతి గురించి ఎప్పుడైనా విన్నారా? ఇరిగేషన్ శాఖలో ఏఈఈగా పని చేస్తూ సస్పెండైన ఓ వ్యక్తి.. దీనికి తెర తీశాడు. తన పై అధికారుల తరఫున కూడా ఆయనే రేటు మాట్లాడి అనుమతులు మంజూరు చేయించేవాడు. ఏసీబీ సోదాల్లో ఈ వివరాలు వెల్లడయ్యాయి.అవినీతి కేసులో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన ఇరిగేషన్ విభాగం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) నిఖేశ్‌కుమార్‌పై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తాజాగా, ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసింది.గండిపేట జోన్‌లో ఏఈఈగా విధులు నిర్వహిస్తున్న హేరూర్ నిఖేష్ కుమార్.. ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వటానికి ఓ వ్యక్తి నుంచి రూ.లక్ష లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఈ ఏడాది మే 30న పట్టుకున్నారు. ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న నిఖేష్ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. శనివారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు నిఖేష్ నివాసంతోపాటు అతడి బంధువులు, స్నేహితుల నివాసాలు, కార్యాలయాల్లో కలిపి మొత్తం 19 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఆస్తులకు సంబంధించిన పలు పత్రాల్ని స్వాధీనం చేసుకున్నారు. ఐదు ప్రాంతాల్లో ఇంటి స్థలాలు, 6.5 ఎకరాల వ్యవసాయ భూమి, ఖరీదైన అపార్ట్‌మెంట్లలో ఆరు ఫ్లాట్లు, రెండు వ్యాపార సముదాయాలు నిఖేష్ కుమార్‌కు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న పత్రాల ప్రకారం స్థిర, చర 200 కోట్లకుపైగా కలిపి మొత్తం రూ.17.74 కోట్ల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు.మార్కెట్ ధర ప్రకారం వీటి విలువ రూ.200 కోట్లకుపైగా ఉంటుందని భావిస్తున్నారు. సోదాల్లో గుర్తించిన ఆస్తులు కాకుండా బంగారం, బ్యాంకు లాకర్లు, బ్యాంకు ఖాతాల్లో నగదు నిల్వలపైనా ఏసీబీ విచారణ కొనసాగుతోంది.

వాటాలు వేసి పంపకాలు

పదేళ్ల క్రితం ఇరిగేషన్ శాఖలో చేరిన నిఖేష్ కుమార్ 2021 నుంచి గండిపేట జోన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. గండిపేట జోన్ హైదరాబాద్ శివారుప్రాంతం కావడంతో అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. చెరువులు, కుంటల సమీపంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిర్మాణాలు చేపట్టేందుకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ నిబంధనలు ఆటంకంగా ఉండటంతో.. వారి నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేసి ఎన్‌ఓసీ ఇచ్చేలా నిఖేష్ డీల్ కుదుర్చుకునేవాడని ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది.పేరుకే ఏఈఈగా విధులు నిర్వహిస్తున్నా.. తన పై అధికారుల్ని సైతం ఒప్పించి ఫైల్ ఓకే చేయించేలా ఏకమొత్తంలో బేరం కుదుర్చుకునేవాడని తేలింది. కొన్ని సందర్భాల్లో ఒక్కో ఎన్‌ఓసీకి రూ.50 లక్షల వరకు కూడా వసూలు చేసినట్లు సమాచారం. వసూలు చేసిన మొత్తంలో సగానికిపైగా తాను తీసుకుని మిగిలిన దాంట్లో పైఅధికారులకు వాటాలు ఇచ్చేవాడని తెలుస్తోందికొత్తూరు మండలం సిద్దాపూర్‌లో రూ.2.50 కోట్ల విల్లాను నిఖేష్ కొన్నట్లు ఏసీబీ గుర్తించింది. ఇరిగేషన్ విభాగంలో ఆయనతోపాటు పనిచేసే మరో ఐదుగురికి డా ఇక్కడే విల్లాలు ఉన్నాయి. దీనిపైనా ఏసీబీ విచారణ జరుపుతోంది.పలువురు బినామీలు అక్రమంగా సంపాదించిన మొత్తాన్ని కాపాడుకోవడానికి నిఖేష్ బినామీలను పెట్టుకున్నట్లు ఏసీబీ గుర్తించిందీంట్లో భాగంగా, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న తన చిన్ననాటి స్నేహితులను, బంధువులను ఎంచుకునేవాడు. వారికి రూ.5-10 లక్షల వరకు సహాయం చేసి వారి పేరుతో విలువైన ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఏసీబీ సోదాల్లో వెల్లడైంది. స్వాధీనం చేసుకున్న ఆస్తుల పత్రాల ఆధారంగా బినామీలకు నోటీసులు జారీ చేసి విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేయనున్నారు. 2021 నుంచి ఇప్పటి వరకు గండిపేట జోన్‌లో ఇరిగేషన్ విభాగం జారీ చేసిన అన్ని ఎన్‌ఓసీలపైనా ఏసీబీ దృష్టి సారించింది. నిఖేశ్‌తోపాటు ఉన్నతాధికారుల ప్రమేయంపైనా లోతుగా విచారణ జరుపుతోంది.

నీటిపారుదల, ధాన్యం కొనుగోళ్లపై మంత్రుల సమీక్ష

- నీటిపారుదల, ధాన్యం కొనుగోళ్లపై మంత్రుల సమీక్ష

టీ మీడియా,డిసెంబర్ 1,పెద్దపల్లిబ్యూరో :

కరీంనగర్ ఉమ్మడి జిల్లా నీటిపారుదల శాఖతోపాటు ప్రాజెక్టుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశానికి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లతోపాటు ఉన్నతా ధికారులు హాజరయ్యారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. నీటి నిల్వలు, నేటి సరఫరా పై సమీక్షించారు. వాన కాలంలో రైతులు పండించిన పంటను ఎంత మేర కొనుగోలు చేశారు కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖాతాల్లో నగదు ఎంత జమ అయ్యింది అనే అంశాలతో పాటు సన్న వడ్లకు అందిస్తున్న బోనస్ 500 రూపాయలపై ఆరా తీశారు. 4న ముఖ్యమంత్రి హాజరయ్యే సభఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి హాజరయ్యే సభలో 9 వేల మంది కి నియామక పత్రాలు అందించనున్నారని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు.ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారని అంద ఎకు తగ్గట్టుగా ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిధిలోని కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మంత్రులు..ఘన స్వాగతం..

అంతకుముందు నీటిపారుదల శాఖపై కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం లో పాల్గొ నేందుకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో వచ్చిన రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లకు ఘన స్వాగతం పలికారు. కలెక్టరేట్ ఆవరణలో గల వెల్ఫేర్ వద్ద జిల్లా కలెక్టర్ ఓ ఎస్ శ్రీ హర్ష పుష్పగుచాలందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మక్కాన్సింగ్ తో పాటు పలువు పాల్గొన్నారు.

సింహ గర్జన సభకు మాల నాయకులు

టీ మీడియా, డిసెంబర్1,ఎండపల్లి:

మాలల సింహ గర్జన సభకు చెన్నూరు ఎమ్మెల్యే,గడ్డం వివేక్,ఎంపీ గడ్డం వంశీ, పిలుపు మేరకు ఆదివారం మండలంలొని పలు గ్రామాల నుండి భారీ ఎత్తున హైదరాబాద్ లొ జరిగే మాలల సింహ గర్జన సభకు మాలలు తరలి వెళ్లారు ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ఎస్సి దళిత మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని రాష్టంలో మాలలు 30,లక్ష ల మంది వున్నారు అని ఈ సింహ గర్జన సభ రాజకీయ నాయకులకు, అధికారులకు,న్యాయ మూర్తులకు,మాలలకు జరిగే అన్యాయన్ని తెలియ జేయాలనీ సుప్రీం కోర్టు వెంటనే ఉపసంహరించుకోవాలని రాజ్యంగం లొ లేని విధంగా వర్గీకరణ చేపట్టవద్ద ని కొంతమంది రాజకీయ నాయకుల స్వార్థం కోసం దళితుల మధ్య చిచ్చు పెట్టి మాల వర్గానికి అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లొ మండల నాయకులు రెడ్డి మల్ల తిరుపతి గౌరీ ప్రభాకర్ కోడి గంగయ్య బంద్ర గంగాధర్ గంధం కిరణ్ మేకల లక్ష్మణ్ దేవి రవీందర్ దేవి అనిల్ కుమార్ భత్తుల శ్రీనివాస్ రెడ్డి మల్ల నవీన్ గంధం నరసయ్య రెడ్డి మల్ల రాజేష్ ఏనుగు గోపాల్ దేవి నరేష్ మేకల అనిల్ మన్నే జితేందర్ బెత్తపు రాజలింగు కేడం విజయ్ శ్రీనివాస్ గౌరీ చిరంజీవి నక్క యాదగిరి కోడి రాజు నక్క అనిల్ దేవి నర్సయ్య, ఆల్క లక్ష్మణ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

అన్నదాన పూజా కార్యక్రమం

- పాల్గొన్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 1, వనపర్తి బ్యూరో :



వనపర్తి జిల్లా కేంద్రాంలోని శివాలయంలో బంగారు షాపు యజమాని అంజిరెడ్డి నిర్వహించిన పూజ,అన్నదానం కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వనపర్తి పట్టణ బంగారు వ్యాపారస్తుడు అంజి రెడ్డి, మిత్ర బృందం చిన్నారెడ్డిని శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ బి.కృష్ణ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేయూత ఆధ్వర్యంలో దుప్పట్లు, చీరలు, పంపిణీ

టీమీడియా,డిసెంబర్1,ములుగు బ్యూరో :

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని మల్లాపురం కర్రీవని గుప్ప గ్రామంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి మర్రి లక్మా రెడ్డి కాలేజ్ నుండి బీటెక్ విద్యార్థులు సర్వీస్ టూ మాన్ కైండ్ అనే సంస్థ ద్వారా వెంకటాపురం మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలు 50 మందికి పైగా దుప్పట్లు చీరలు చిన్నపిల్లలకి పేద వారికి వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాయం రమణ, చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ ,అమ్మ ఫౌండేషన్ నుండి కుర్సం లవన్ కుమార్, ముఖ్యంగా హైదరాబాద్ నుండి స్వచ్ఛంద సంస్థలకు విద్యార్థులకు మన ఏజెన్సీ ఏరియాలో చేసిన కార్యక్రమాలు చేయూత ఫౌండేషన్ తరపునా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 1,వనపర్తి బ్యూరో :

తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆదివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పామిరెడ్డి పల్లి గ్రామంలో పానుగంటి రత్నమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. పానుగంటి రత్నమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు,బంధువులు,సీపీఎం నాయకులు రాబర్ట్,తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

టీ మీడియా, డిసెంబర్ 1, వనపర్తి బ్యూరో :

బంజారా గిరిజన విద్యార్థి సామాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ సేవాలాల్ జయంతి సెలవు దినం ప్రకటించాలని అదే విధంగా లంబాడాల గోర్ (బోలిని) భాషను 8 షెడ్డులో చేర్చాలని ఢిల్లీలో పార్లమెంట్ లో లక్కీషా బంజారా విగ్రహం ఏర్పాటు చేయాలని అశోక్, శివ నాయక్ , రాకేష్ నాయక్ డిమాండ్ చేశారు.

సింహ గర్జనకు తరలినమాల మహానాడు శ్రేణులు

టీ మీడియా, డిసెంబర్ 1, కొణిజర్ల :

హైదరాబాదు మహానగరంలో తలపెట్టినటువంటి మాలల సింహ గర్జన బహిరంగ సభకు వివిధ ప్రాంతాల నుండి మాల మహానాడు శ్రేణులు ఆదివారం భారీ స్థాయిలో బస్సులు ద్వారా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా హైదరాబాదు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్నటువంటి మాలల ఐక్యత ఆత్మగౌరవ భారీ బహిరంగ సభకు వెళుతున్నటువంటి బస్సులను మాల మహానాడు రాష్ట్ర నేతలు దామల్ల సత్యనారాయణ మోటపోతుల బాబురావులు జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులో తలపెట్టిన సింహ గర్జనకు వివిధ గ్రామాల నుండి మండలాల నుండి నియోజకవర్గాల నుండి జిల్లా సెంటర్ల నుంచి వివిధ వార్డుల నుండి తరలివచ్చినటువంటి మాల జాతి ముద్దుబిడ్డలకు వారు కృతజ్ఞతలు చెప్పారు.సభ జయప్రదం కోసం కృషిచేసి తరలివచ్చినటువంటి తమ కుల బంధువులకు స్నేహితులకు మిత్రులకు మాల జాతి ముద్దుబిడ్డలకు వారు కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు మరియు వివిధ ప్రాంతాల మాల జాతి ముద్దుబిడ్డలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి వీరత్వం ధీరత్వం పనులలో చూపించాలి

- రాష్ట్రంలో భూసేకరణ చట్టం లేదా?
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 1, వనపర్తి బ్యూరో :

మహబూబ్ నగర్ లో నిర్వహించిన కాంగ్రెస్ ఏడాది పాలన సభ నేపథ్యంలో తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, టీఎస్ టీఎస్సీ మాజీ చైర్మన్ చిరుమిళ్ల రాకేష్ మాట్లాడుతూ ప్రభుత్వం రేవంత్ జాగీరా ? రూ.20 లక్షలు నేను ఇస్తా అనడం ఏంటి ? మా ప్రభుత్వం నుండి ఇస్తాం అని చెప్పాలి .రాష్ట్రంలో భూసేకరణ చట్టం లేదా ? పాలమూరు సభతో ప్రజలకు, రైతులకు ఒరిగింది ఏమీ లేదు.ఆశగా ఎదురుచూసిన రైతులు ఆశ్చర్యపోయారు. లగచర్లకు సంబంధించిన నాలుగు గ్రామాల గురించే మాట్లాడాడు ప్రభుత్వం ఏదో అభివృద్ధి చేస్తుంటే అడ్డు పడుతున్నట్లు మాట్లాడుతున్నాడు. అడ్డు పడితే తొక్కుకుంటా పోతా అంటున్నాడు. నిధులివ్వమంటే మంత్రులను తొక్కుకుంటూ పోతాడా ? భూములివ్వని రైతులను తొక్కుకుంటూ పోతాడా ? ఈ బెదిరింపు భాష ఏంటి ? పాలమూరు బిడ్డగా పాలమూరు మీద నీ ముద్ర ఉండాలంటే కేసీఆర్ ప్రభుత్వం గతంలో ప్రతి జిల్లాలో 400 నుండి 500 ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తించి పెట్టింది. ఇప్పటికే అక్కడ పలు మిల్లుల ఏర్పాటుకు కొందరు టీఎస్ఐఐసీకి ధరఖాస్తు చేసుకున్నారు.రేవంత్ రెడ్డికి నిజంగా చిత్త శుద్ది ఉంటే అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఎవరు అడ్డుకుంటున్నారు ? లగచర్ల భూముల మీదనే ప్రభుత్వం ఎందుకు మంకుపట్టు పడుతుంది ? ఫార్మా కాకుంటే ఇంకో విధంగా తప్పకుండా భూములు లాక్కుంటామని గిరిజనుల మీద పడడం ఏంటి ?ప్రజాస్వామ్యం గురించి గొప్పగా మాట్లాడుతున్న సీఎం రేవంత్ సొంత ఊర్లో కొద్ది రోజుల క్రితం కొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి మరణం సంధర్భంగా విధించిన ఆంక్షలు ప్రజలు మరిచిపోలేదు. కనీసం పరామర్శకు వెళ్లనివ్వలేదు. పాలమూరు వలసలను ఆపి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరును దానిని పచ్చగా చేసింది.రేవంత్ రెడ్డి చదువుకున్నప్పుడు వలసల దుస్థితిని ఎదుర్కొన్నది కాంగ్రెస్ పాలనలోనే కదా . రేవంత్ తండ్రి మరణిస్తే స్నానాలు చేయడానికి నీళ్లు లేవని చెప్పింది రేవంత్ రెడ్డే కదా ? పులులు చూశా, నక్కలు చూశా అని రేవంత్ రెడ్డి హూంకరిస్తున్నాడు . మీ వీరత్వం, ధీరత్వం పనులలో చూయించండి.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలలో పలు పంపులు బిగించి సిద్ధంగా ఉన్నాయి . ఏడాది నుండి దానిలో తట్టెడు మట్టి ఎత్తలేదు. ఈ ఏడాది భారీ వర్షాల నేపథ్యంలో వందల టీఎంసీల నీళ్లు సముద్రం పాలయ్యాయి .ఏపీ ప్రభుత్వం క్రిష్ణా నది నుండి శ్రీశైలం ద్వారా తెలుగుగంగ, పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల ద్వారా దాదాపు 400 టీఎంసీల నీటిని తీసుకువెళ్లింది. ఇంత పెద్ద ఎత్తున ఈ సారి నీళ్లు వచ్చినా ఈ యాసంగికి సాగు నీరు అందే పరిస్థితి లేదు. శ్రీశైలంలో ప్రస్తుతం 130 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి.మరి భీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల కింద సాగు పరిస్థితి ఏంటి ?సంబరాలు చేసిన సీఎం యాసంగి పంటలు వేయాలా ? వద్దా ? రైతులకు ఎందుకు చెప్పి రాలేదు ? ఈ ప్రభుత్వానికి ఎలాంటి ముందు చూపులేదు ఉద్దేశ పూర్వకంగా కల్లాలలో ధాన్యం కొనుగోలు చేయకుండా పథకం ప్రకారం దళారులను ఆశ్రయించేలా చేస్తున్నారు.ఈ ఏడాదిలో కరంటు అస్థవ్యస్తంగా వచ్చిన కారణంగా, మరి ఇతర కారణాలతో రాష్ట్రంలో 568 మంది మరణాలు నమోదయ్యాయి. పత్తి మద్దతుధర రూ.7521 ఉంటే .. సగటున రూ.5 వేలకు రైతులు అమ్ముకున్నారు .. ప్రభుత్వం ఎందుకు రైతుకు మద్దతు ధర దక్కేలా చర్యలు తీసుకోలేదు మొక్కజొన్నకు ఎందుకు మద్దతుధర దక్కేలా చర్యలు తీసుకోలేదు ? కొనుగోళ్లు,భీమా వంటివి అన్ని ప్రకటనలలో తప్ప క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ అని హామీ ఇచ్చారు. సన్నాలకు బోనస్ అని తర్వాత చెప్పారు. రాష్ట్రంలో 66.78 లక్షల ఎకరాలలో వరి సాగయింది .. ఇందు లో 40.55 లక్షల ఎకరాలలో అంటే 61 శాతం సన్నవడ్లను ప్రభుత్వం బోనస్ ఇస్తుందని రైతులు సాగు చేశారు .. ఇందులో 4.5 లక్షల ఎకరాలలో విత్తనపు వెరైటీలను సాగు చేశారు.అవకాశం వచ్చినప్పుడు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి అన్నారు.

గ్యారంటీలు అమలయ్యేంత వరకు పోరాటం

- ప్రజాసమస్యల పరిష్కార ఏజెండాగా

మహాసభలు

టీ మీడియా, డిసెంబర్ 01,కారేపల్లి :

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు అమలయ్యేంతవరకు పోరాటం ఆగదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం అన్నారు. ఆదివారం కారేపల్లిలో రేగళ్ల మంగయ్య ఆధ్యక్షతన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం జరిగింది. ఈసమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ అధికారంలోకి రావటానికి కాంగ్రెస్ ప్రజలకు అనేక హామీలిచ్చిందని, వాటి అమలులో నిబంధనలంటూ లబ్ధిదారుల సంఖ్యను తగ్గించే ఎత్తుగడలు వేస్తున్నారని విమర్శించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ అని దానిని కుటుంబానికి రూ.2లక్షలు చేసిందని, రైతు భరోసా రూ.15 వెలకు పెంచినా రెండు పంటకాలాలు అవుతున్నా పైకం జాడలేదన్నారు. మహిళలకు రూ.2500, ఇందిరమ్మ ఇండ్లు ప్రకటనలకే పరిమితం అయిందన్నారు. సింగరేణి మండలానికి సాగునీటి వసతికి సీతారామ ప్రాజెక్టు తోపాటు అంతర్గత వనరులైన బుగ్గవాగు, కోటిలింగాల, నాగరాజు కట్టు, పులివాగు ద్వారా నీళ్లు అందించవచ్చాన్నారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అధిక జనాభ, ఎక్కువ విస్తీర్ణం గల సింగరేణి మండలంలో ప్రజలకు వైద్యం అందుబాటులో లేదన్నారు. కారేపల్లి పీహెచ్‌సీని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)గా మార్చాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని వదిలి కార్పొరేట్ సేవలో తరిస్తుందన్నారు. అవినీతిపరుడ్కెన అదానినీ కాపాడటానికి అంతర్జాతీయంగా లాబీ చేస్తుందని విమర్శించారు. దేశంలో సీపీఐ(ఎం) స్పష్టమైన రాజకీయ విధానంతో ముందుకు పోతుందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ఏజెండాగా శాఖ నుండి జాతీయ మహాసభలు నిర్వహిస్తుందన్నారు. ఈనెల 11న వైరా డివిజన్ మహాసభ కొణిజర్ల మండల సింగరాయపాలెంలో నిర్వహిస్తున్నట్లు దానిని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, గుర్రం వెంకటేశ్వర్లు, బానోత్ బన్సీలాల్, యనమగండ్ల రవి, సూరబాక ధనమ్మ, కే.ఉమావతి, పోతర్ల నాగయ్య, ముండ్ల ఏకాంబరం, భూక్యా లక్ష్మన్, కల్తి రామచంద్రయ్య, కేసగాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులుగా బచ్చల వెంకటేశ్వర్లు

- ఐటీడీఏను నిర్విర్యం చేస్తున్న పాలకులు

టీ మీడియా, డిసెంబర్ 1,కారేపల్లి :

ఆదివాసి హక్కుల పోరాట సమితి(తుడుందెబ్బ) ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కారేపల్లి మండలం చీమలపాడుకు చెందిన బచ్చల వెంకటేశ్వర్లు ఎన్నికైనారు. తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్ సమక్షంలో కొత్తగూడెంలో జరిగిన మహాసభలో బచ్చల వెంకటేశ్వర్లు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆదివారం నూతన అధ్యక్షులు బచ్చల వెంకటేశ్వర్లు విలేకరులతో మాట్లాడుతూ ఆదివాసీల హక్కులపై పాలకులు దాడులు చేస్తూ ఆదివాసీల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీల అజమాహిషి లోని వనరులను కార్పొరేట్ శక్తులకు దారపోస్తున్నారన్నారు. ఆదివాసీల అభివృద్ధి పట్ల పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు. గిరిజనుల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడే ఐటీడీఏ లను పాలకులు నిర్విర్యం చేస్తున్నారన్నారు. ఏజన్సీలో 29 శాఖలలో ఉద్యోగాలను ఆదివాసీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కుల కోసం పోరాటాలు చేస్తున్న తుడుందెబ్బ అవిర్భవించి 30 ఏండ్లు అయిందన్నారు. ఆదివాసీల హక్కులు, చట్టాలు, అభివృద్ధి, సంక్షేమం కోసం అమరులు బిర్సముండా, కోమరం భీం, సమ్మక%-%సారక్క, దండం దోర, మల్లుదోర, ఎర్ల కొండల్ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. క్షేత్రస్థాయిలో తుడుందెబ్బను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు కల్తి రాంప్రసాద్, ఈసాల రాంబాబు, ఈసం భాస్కర్, ఈసాల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్

టీ మీడియా, డిసెంబర్ 1, రామకృష్ణాపూర్:

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో చెన్నూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశానుసారం ఆదివారం ఆర్కెపిలో చెన్నూరు నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్ సాంఘిక గురుకుల పాఠశాల, హాస్టల్,వంటగదిలను సందర్శించి, పరిశీలించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చిన 11 నెలల్లో 52 మంది విద్యార్థులు మరణించారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయని మండి పడ్డారు.గురుకుల బాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమం చేయడం కాదు.ఇబ్బంది పడుతున్నటువంటి విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ అండదండగా ఉంటుందని ఎటువంటి ఇబ్బంది అయినా మేము ఉంటామని,రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని, ముఖ్యంగా విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడినటువంటి సరైన ఆహారం , నాణ్యమైన విద్య అందించేంతవరకు కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి వారి వెనుక పడతామని విద్యార్థులకు భరోసా కల్పించడానికే ఈ కార్యక్రమం అని అన్నారు.రేవంత్ రెడ్డికి విద్యార్థుల ప్రాణాలను కాపాడే అవగాహన లేకపోతే సీఎం పదవికి రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని బిఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గం నుండి డిమాండ